గుంతలమయంగా ఆర్మూర్ బస్టాండ్

- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు


మరమ్మతులకు నోచుకోని ప్లాట్‌ఫాం (గద్దె)


ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పడిన గుంతలు

ఆర్మూర్‌టౌన్: ఆర్టీసీ బస్సులో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సి ఉంటుంది. కానీ ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సు లోనికి వచ్చి, బయటకు వెళ్లే వరకు బస్సు అటుఇటు కదుపుతూ రోడ్డుపైకి వస్తోంది. అప్పటివరకు ప్రయాణికుల ఒళ్లు గుల్లవుతుంది. దీంతో ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే జంకుతున్నారు. ఆర్మూర్ డిపోలో మొత్తం 75బస్సులు ఉన్నాయి. ప్రతిరోజు 22వేల మందికి పైగా ప్రయాణికులు ఆర్టీసీ ప్రాంగణం నుంచి ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులతో ఆర్టీసీకి ఆదాయం ఉన్నప్పటికీ ప్రయాణికుల సమస్యలను తెలుసుకోవాల్సిన అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్లాట్‌ఫాంలు అంతంతే..

బస్టాండ్‌లోని ప్లాట్‌ఫాంలు సైతం సరిగా లేకపోవడంతో బస్సులు లోనికి వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితం ఆర్టీసీ బస్టాండ్‌లోని ప్లాట్‌ఫాంపైకి బస్సు దుసుకురావడంతో ఓ మహిళ తీవ్రంగా గాయపడగా.. చికిత్స పొందుతూ మృతిచెందింది. అలాగే రాత్రి కాగనే ఆర్టీసీ ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం..

ఆర్మూర్ బస్టాండ్ ఆవరణలో ఏర్పడిన గుంతలకు త్వరలోనే మరమ్మతులు చేస్తాం. అలాగే బస్టాండ్ ఆవరణలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపడతాం.

–కవిత, ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్మూర్

అటెన్షన్ ప్లీజ్..

రోడ్డుపై పారుతున్న మురికినీరు


నందిపేటలో ప్రధాన రోడ్డుపై పారుతున్న మురికినీరు

మండల కేంద్రంలో ప్రధాన రోడ్డుపై నుంచి మురికినీరు ప్రవహిస్తుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు, పాలకవర్గ సభ్యులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరతున్నారు. - నందిపేట్(ఆర్మూర్)

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: కిరణ్‌కుమార్, ఎంపీవో, నందిపేట్

ఫోన్ నంబర్ : 95333 64854

క్లుప్తంగా

జేపీఎస్‌లను బెదిరించడం సరికాదు

మాక్లూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అడిగిన డిమాండ్లను అంగీకరించకుండా, బెదిరింపులకు గురిచేయటం ప్రభుత్వానికి తగదని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి అన్నారు. బోర్గాం (కె)లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయిరెడ్డి మాట్లాడారు. సీఎం ఇచ్చిన హామీనీ నెరవేర్చాలని సమ్మెకు దిగితే విధుల్లో చేరుతారా.. తొలగించమంటారా.. అంటూ హెచ్చరికలు చేయటం నిరంకుశత్వమేనని అన్నారు. ఇప్పటికైన సీఎం మొండి వైఖరి వీడి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేశారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



బాల్కొండ: ముప్కాల్‌లో జెడ్పీటీసీ నిధులు రూ.లక్ష 25వేలతో ఏర్పాటు చేసిని హైమాస్ట్ లైట్లను శనివారం జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పెంటు గంగాధర్, బద్దం నర్సారెడ్డి పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం



బోధన్‌రూరల్(బోధన్): మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో గంగపుత్ర సంఘం భవన నిర్మాణ పనుల కోసం ఎమ్మెల్సీ కవిత నిధుల నుంచి రూ.10లక్షల మంజూరు చేయడంపై సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు నిధుల కోసం కృషి చేసిన జెడ్పీటీసీ లక్ష్మీ, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డిలను సంఘ ప్రతినిధులు శనివారం సన్మానించారు. నాయకులు నరేష్, సాయిలు, సాయి కుమార్, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతలను విమర్శిస్తే ఊరుకోం



బోధన్‌టౌన్(బోధన్): బీఆర్ఎస్ నేతలను విమర్శిస్తే ఊరుకోమని, యువజన కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ నేతలను విమర్శించే స్థాయి లేదని శివాలయం కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా చేసిన సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమి చేయలేదని ఆరోపించారు. అనంతరం దళిత రత్న అవార్డు గ్రహీతలు కారం స్వామి, యాదగిరి, బోదు శంకర్, గందం రాజేశ్, నీరడిరవిలను సన్మానించారు. నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భీమ్‌గల్: మండలంలోని పల్లికొండ గ్రామంలో ఇటీవల పిడుగు పడి కర్రోళ్ల అనిల్ యాదవ్‌కు చెందిన 48 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. దీంతో బాధిత కుటుంబానికి శనివారం బీజేపీ నేత ఏలేటీ మల్లికార్జున్ రూ. 30వేల ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్, మదు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



మాక్లూర్: గీత కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండలంలోని అమ్రాద్‌లో గీత కార్మిక సంఘం సభ్యులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సర్పంచ్ లింగం, మాజీ సర్పంచ్ జలంధర్, అమ్రాద్ సొసైటీ ఉపాధ్యక్షుడు రంజిత్, గీతా కార్మిక సభ్యులు పాల్గొన్నారు.

రూ. 5కే భోజనం.. నేటి నుంచి బోధన్‌లో ప్రారంభం

బోధన్ : మదర్స్ డే సందర్భంగా తూము శివమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో రూ.5 కే భోజనం బృహత్తర కార్యక్రమానికి బోధన్‌కు చెందిన మున్సిపల్ 35వ వార్డు కౌన్సిలర్ చైర్‌పర్సన్ తూము పద్మావతి భర్త తూము శరత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ 35వ వార్డు పరిధిలో ఆర్టీసీ కొత్త బస్టాండ్‌కు సమీపంలో సరస్వతి నగర్ కాలనీలో తూము శివమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 నుంచి 2.30 గంటల వరకు క్యాంటీన్ తెరిచి ఉండేవిధంగా ప్రణాళిక చేశారు.

అన్ని వర్గాలకు సముచిత స్థానం

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక


బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న ముస్లింలు

ఆర్మూర్: సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు, కులాలు, మతాల వారికి సముచిత స్థానం లభిస్తోందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జిరాయత్‌నగర్ కాలనీలో ముస్లింలు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు ప్రత్యేకంగా ముస్లింల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలో వివిధ సామాజిక వర్గాల వారి కోసం నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, సంఘాల ప్రతినిధులకు పలు సూచనలిచ్చారు. అదేవిధంగా పలు వివాహాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇటీవల మరణించిన వారి కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

బాల్కొండ/మాక్లూర్/బోధన్‌రూరల్(బోధన్)/ఆర్మూర్‌టౌన్/వర్ని: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ఐకేపీ వీవోఏలు చేపట్టిన సమ్మె శనివారంతో 20వ రోజు కొనసాగింది. బాల్కొండ, మాక్లూర్, బోధన్, ఆర్మూర్, వర్ని సహా పలు మండలకేంద్రాల్లో వీవోలు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈసందర్భంగా పలువురు వీవోఏలు మాట్లాడుతూ.. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బాల్కొండలో సమ్మె చేస్తున్న వీవోఏలకు ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఆర్మూర్‌లో వీవోఏల సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.


ముప్కాల్‌లో సమ్మె నిర్వహిస్తున్న వీవోఏలు


బోధన్‌లో పట్టణంలో..


ఆర్మూర్ పట్టణంలో..


మాక్లూర్ మండల కేంద్రంలో..

కాంగ్రెస్ నాయకుల సంబురాలు


రెంజర్లలో టపాసులు కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు..


తాడ్‌బిలోలి గ్రామంలో..


నవీపేట మండల కేంద్రంలో..

ఆర్మూర్‌టౌన్/రెంజల్/నవీపేట/బోధన్‌టౌన్/వర్ని/బాల్కొండ/మోర్తాడ్/కమ్మర్‌పల్లి: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, సంబురాలు చేసుకున్నారు. టపాసులు కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టారు. బోధన్‌లోని మారుతి మందిరంలో టీపీసీసీ కోశాధికారి సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక మళ్లీ అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో కూడా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.


వర్ని మండల కేంద్రంలో..


మోర్తాడ్ మండలకేంద్రంలో..


బోధన్‌లోని మారుతి మందిరంలో పూజలు చేస్తున్న టీపీసీసీ కోశాధికారి సుదర్శన్ రెడ్డి

సమాచారం..

నేడు ధ్యాన ఆత్మజ్ఞాన కార్యక్రమం

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కంఠం గ్రామంలో ఆదివారం కేధారీశ్వర ఆశ్రయ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో ధ్యాన, ఆత్మజ్ఞాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆశ్రమ కమిటీ సభ్యులు సాయికృష్ణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జ్ఞా నదాతగా సీనియర్ పిరమిడ్ మాస్టర్ పొన్నగంగారెడ్డి ధ్యానం, శాకాహార విశిష్టతను వివరిస్తారన్నా రు. భక్తులకు భోజనం సౌకర్యం ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు.

15నుంచి సీఎం కప్ టోర్నమెంట్


పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈనెల 15నుంచి 17వరకు సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాల నుంచి 36సంవత్సరాల లోపు స్త్రీ, పురుషులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, పరుగుపందెంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల క్రీడకారులు ఈనెల 14లోపు పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. మల్లేష్ పీడీ 9440711635, మంగమ్మ పీఈటీ 9494833751, లక్ష్మీ సూపరింటెండెంట్ 9948753027, శేఖర్ మున్సిపల్ అసిస్టెంట్ 7013126330 సంప్రదించాలన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి



కమ్మర్‌పల్లి: ఈనెల 15న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి అశోక్ పిలుపునిచ్చారు. మండలంలోని ఉప్లూర్, హాసాకొత్తూర్, బషీరాబాద్, చౌట్‌పల్లి తదితర గ్రామాల్లో శనివారం ఆయన ఉపాధి కూలీలను కలిసి ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. కూలీలకు కొలతలు లేకుండా రూ. 600 కూలీ చెల్లించడంతో పాటు, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు కిషన్, బాలయ్య, సత్తెక్క పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 – కథ వెనుక కథ – 10.35
ది స్టోరీ ఆఫ్ ఎ బ్యూటిఫుల్ గర్ల్ – 1.15
గార్డియన్స్ ఆఫ్ ది గలాక్సీ (ఇంగ్లిష్) – 4.10
ఛత్రపతి (హిందీ) – 7.25
సంగీతం స్కూల్ – 10.10

స్క్రీన్-2 – కస్టడీ 10.00, 1.10, 4.20, 7.30, 10.40

స్క్రీన్-3 – విరూపాక్ష – 10.00, 7.45
పొన్నియన్ సెల్వన్ 2 – 1.05
ఉగ్రం – 4.35, 10.50

స్క్రీన్-4 – ఛత్రపతి (హిందీ) – 10.55
సంగీతం స్కూల్ – 1.40
భువన విజయం – 4.30
ది కేరళ స్టోరీ – 7.10
ఫర్హానా – 1.20

కుంగిన రోడ్డుకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..



మాక్లూర్: మండలంలోని బోర్గాం (కె)లో చెరువుకట్టపై కాంట్రాక్టర్ చేపట్టిన నాసిరకం పనుల వల్ల బీటీ రోడ్డు వేసిన నెల రోజులకే కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈక్రమంలో అధ్వానంగా బీటీ రోడ్లు అని ఈ నెల 7న సాక్షి దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమైంది. ఆర్అండ్‌బీ ఏఈ గులాబ్‌సింగ్ స్పందించి శనివారం సంబంధిత కాంట్రాక్టర్‌తో కుంగిపోయి ప్రమాదకరంగా మారిన బోర్గాం (కె) బీటీ రోడ్డుకు మరమ్మతులు ప్రారంభించారు. వారం రోజుల అనంతరం బీటీ వేయించనున్నట్టు ఆర్అండ్‌బీ ఏఈ గులాబ్‌సింగ్ తెలిపారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ ప్రభాకర్‌రావు

ఆర్మూర్‌టౌన్: ఆటోలో ప్రయాణించే ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని డ్రైవర్లకు ఆర్మూర్ ఏసీపీ ప్రభాకర్‌రావు సూచించారు. పట్టణంలోని క్షత్రీయ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల రక్షణ కోసం మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ.. 2019 నుంచి రాష్ట్ర పోలీస్ డిపార్ట్‌మెంట్ ద్వారా 'మై ఆటో ఇస్ సేఫ్' కార్యక్రమం ప్రారంభించబడి విజయవంతంగా అములవుతుందన్నారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఆటో డ్రైవర్లతో సోదరభావంతో ఉండాలన్నారు. ఆటో డ్రైవర్ మంచి క్రమశిక్షణతో ఉండాలని, యజమానులు, డ్రైవర్లకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం కవిత, సీఐ సురేష్ బాబు, ఎస్సై శివరాంనాయక్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి

నిజామాబాద్ సిటీ: అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తిచేయాలని రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ సిబ్బందికి సూచించారు. నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్‌నగర్‌లో శనివారం ఆయన అభివృద్ధి పనులను పరిశీలించారు. ముబారక్‌నగర్ గ్రామంలో సీసీరోడ్లు, బీటీరోడ్లు, సీసీ డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, వైకుంఠధామాలకు రూ. 6కోట్ల 54లక్షలు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో కురుమగల్లి, ఇంద్రనగర్, ఎస్సీకాలనీ, వీవీనగర్, బాలాజీనగర్, లక్ష్మీనగర్, లక్ష్మీప్రియనగర్-2 కాలనీలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు సకాలంలోపూర్తి అయ్యేలా చర్యల తీసుకోవాలని కార్పొరేటర్ యువన అనిల్‌కు సూచించారు. అనంతరం డివిజన్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ నాయకులు మధుకర్‌రావు, గంగాధర్, అంజనేయులు, ప్రతాప్‌సింగ్, ప్రభాకర్, గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టమాట ఆటో బోల్తా



ఆర్మూర్‌టౌన్: ఆలూర్‌లో వాగు గడ్డ సమీపంలో శనివారం టమాట ఆటో ట్రాలీ బోల్తా కొట్టింది. మిర్ధపల్లి నుంచి నిజామాబాద్ కు ఆటో వెళుతుండగా, ఆలూర్ వాగుగడ్డ సమీపంలో రోడ్డుపై ఇరువైపులా వరి ధాన్యం కుప్పలు ఉండటం వల్ల ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో 50 టమాట పెట్టెలు ధ్వంసమవగా, ఆటో దెబ్బతిన్నది. సుమారు రూ.25వేల నష్టం జరిగిందని ఆటో యజమాని ముడ్లోరా విశాల్ తెలిపారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



భీమ్‌గల్: ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం సన్మానించి, రూ.వెయ్యి నగదు అందజేశారు అందజేశారు. టీచర్లకు ప్రోత్సాహకంగా రూ. 2500నగదు అందజేశారు. పాఠశాల అధ్యక్షుడు బసంత్ రెడ్డి, కమిటీ సభ్యులు గంగారాం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: నూతనంగా ఏర్పడిన పోతంగల్ మండలంలో పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన సుప్రియను పొతంగల్ వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు శనివారం సన్మానించారు. పోతంగల్ హైస్కూల్లో పదో తరగతి చదివిన సుప్రియ 9.3జీపీఏ తో మండల టాపర్‌గా నిలిచింది.

